# మరోసారి ఆశీర్వదించండి

- గ్రామాల్లో అడుగడుగునా బీఆర్ఎస్‌కు జన నీరాజనం
- గిరిజనుల ఘన స్వాగతం
- మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్



పోతారం(ఎస్)లో తెలంగాణ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 15: మరోసారి ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలం లోని జిల్లెలగడ్డ, వంగరామయ్యపల్లి, భల్లూనాయ క్‌తండా, మీర్జాపూర్, పోతారం(ఎస్), నాగారం, ఉమ్మాపూర్, మహ్మదాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవ ర్గాన్ని ఎన్నడూ లేనివిధంగా ఎంతో అభివృద్ధి చేశా నన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మన తండా– మన రాజ్యం నినాదాన్ని నిజం చేసి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన గొప్ప నాయ కుడు కేసీఆర్ అన్నారు. తండాలను పంచాయతీ లుగా చేసి గిరిజనులను రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సహించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇంటింటికీ మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గ్రామాల్లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన సతీశ్‌కు మార్‌కు మహిళలు దారిపొడవునా కోలాటాలు, మంగళహారతులతో బొట్టు పెట్టి స్వాగతం పలి కారు. అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్, బీజేపీకి చెందిన కార్యకర్తలు, చిగురుమామిడి మండలం ఇందు ర్తికి చెందిన 30 మంది యువకులు మీర్జాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమ క్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట జడ్పీటీసీ భూక్యా మంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినీ, బీఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



భల్లూనాయక్‌తండాలో ప్రచార ర్యాలీలో పాల్గొన్న గిరిజన మహిళలు

**భారీ మెజార్టీతో గెలిపించాలి**

ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మ కుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీ శ్‌కుమార్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిం చాలని మాజీ మంత్రి, ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి హుస్నాబాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మీర్జాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

# ముదిరాజ్‌లకు కేసీఆర్ ఎంతో చేశారు..

- సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- ముదిరాజ్ నాయకులతో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్



ముదిరాజ్ నాయకులతో బండా ప్రకాశ్

గజ్వేల్అర్బన్, నవంబర్ 15: గజ్వేల్ నుంచి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మూడోసారి సీఎంగా చేయడానికి ముదిరాజ్ నాయకులంతా శక్తివంచన లేకుండా కృషి చేయాలని శాసనమం డలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ అన్నారు. బుధవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నేతలు ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌ను హైదరాబాద్‌లో కలి శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ముదిరాజ్‌ల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆ ర్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎవరో చెప్పిన మాటలు విని విడి పోవద్దని, సంఘటితంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. గత ప్రభు త్వాలు ముదిరాజ్‌ల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశా యని, అభివృద్ధికి దూరంగా నిలిచిన ముదిరాజ్ లను ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలోనే కేసీ ఆర్ చేపలు పట్టే జీవో తెచ్చి పూర్తి హక్కులు కల్పిం చారన్నారు. ముదిరాజుల ఆత్మగౌరవ భవనం కోసం కోకాపేటలో ఐదెకరాల స్థలం, రూ.5కోట్లు కేటాయించిన విషయాన్ని మరిచిపోవద్దని కోరారు. ఆరులక్షల మత్స్యకార్మిక సభ్యత్వాలు కల్పించారన్నారు. ముదిరాజ్‌లకు టూవీలర్లు, త్రీవీలర్లు, ఫోర్ వీలర్లు సబ్సిడీపై అందిస్తూ గౌర వంగా బతికేందుకు చేయూతనిచ్చిన కేసీఆర్‌ను మర్చిపోవద్దని కోరారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే

**ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు**



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 15: కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. బుధవారం మిరు దొడ్డి మండల పరిధిలోని అందె గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ముద్దబోయిన గణేశ్‌తోపాటు 50 మంది కార్యకర్తలు హైదరాబా ద్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎ స్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కేసీ ఆర్ హ్యాట్రిక్ సాధించడం పక్కా అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ గెలుపునకు శ్రీరామ రక్షగా నిలుస్తాయని చెప్పారు. కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, అందె సర్పంచ్ చుక్క శంకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ నంట బాపురెడ్డి, అందె మాజీ ఎంపీటీసీ జక్కిరెడ్డి సోమేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సూకూరి లింగం, సిద్ది భూపతి గౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- చేరిన 'ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్'
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్
- సతీశన్నకు సంపూర్ణ మద్దతు తెలిపిన అంబేద్కర్, ఆదర్శ, ఎన్టీఆర్ హమాలీ సంఘాలు

హుస్నాబాద్, నవంబర్ 15: హుస్నాబాద్ పట్టణానికి చెందిన ట్రాక్టర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం హుస్నా బాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీ శ్‌కుమార్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకు న్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ట్రాక్టర్స్ ఓనర్స్, డ్రైవర్స్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సుమారు 100మంది ఓనర్లు, డ్రైవర్లకు గులాబీ కండువాకప్పి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హుస్నా బాద్‌లోని ఆదర్శ హమాలీ సంఘం, అంబేద్కర్ హమాలీ సంఘం, ఎన్టీఆర్ హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సభ్యు లందరితో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు వచ్చే ఎన్నికల్లో సతీశన్న వెంటే ఉంటామని, అందరం కలిసికట్టుగా ఉండి కారుగుర్తుకు ఓటు వేసి సతీశన్న గెలుపులో భాగ స్వాములం అవుతామని హామీ ఇచ్చారు. మూడు హమాలీ సంఘాల సభ్యులందరూ ఏక గ్రీవంగా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లా డుతూ ట్రాక్టర్ డ్రైవర్లు గానీ ఓనర్లు గానీ ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించాలని, హమా లీ సంఘాల్లోని హమాలీల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పినికాశి మల్లయ్య, సతీశ్, వెంకటేశ్, మారుపాక సంపత్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎండీ అన్వర్, పెరుక భాగ్యరెడ్డి, చొప్పరి శ్రీనివాస్, బాషవేని రాజ య్య, బొల్లి శ్రీనివాస్, బోజు రవీందర్, గోనెల మధుకర్, బెజుగం లక్ష్మణ్ ఉన్నారు.

# బరిలో 95 మంది

- అత్యధికంగా గజ్వేల్ నుంచి 44 మంది
- అత్యల్పంగా దుబ్బాక నుంచి 11 మంది

సిద్దిపేట అర్బన్/సిద్దిపేట/గజ్వేల్/దుబ్బాక/ హుస్నాబాద్, నవంబర్ 15: అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్ల ఉపసం హరణ ముగిసింది. దీంతో జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవ ర్గాల్లో మొత్తం 95 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అత్యధికంగా గజ్వేల్ నియోజకవర్గం నుంచి 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అత్యల్పంగా దుబ్బాక నియోజకవర్గం నుంచి 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. గజ్వేల్ నియోజకవర్గంలో 114 మంది బరిలో ఉండ గా.. 13 మంది నామినేషన్లను అధికారులు తిర స్కరించగా.. 70 మంది అభ్యర్థులు ఉపసంహ రించుకున్నారు. మొత్తం 44 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 37 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. ఇద్దరి నామినేషన్లను అధికారులు తిరస్కరించగా.. 16 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించు కుకోగా 21 మంది పోటీలో ఉన్నారు. దుబ్బాక నియోజవర్గంలో 15 మంది బరిలో ఉండగా.. ఏడు నామినేషన్లను అధికారులు తిరస్కరిం చగా.. నలుగురు నామినేషన్లు ఉపసంహరించు కున్నారు. మొత్తం 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 34 మంది బరిలో ఉండగా.. రెండు నామినేషన్లు తిర స్కరణకు గురికాగా 15 మంది నామినేషన్లు ఉప సంహరించుకోగా బరిలో 19 మంది ఉన్నారు. మొత్తంగా సిద్దిపేట జిల్లాలోని నాలుగు నియోజ కవర్గాల్లో మొత్తం 95 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్నికల్లో కీలక ఘట్టం ముగియ డంతో ప్రచారం మరింత ఊపందుకోనుంది.

# ఆనంద నిలయంలో ప్రతిష్ఠాపన



ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి

కొండపాక(కుకునూరుపల్లి), నవం బర్ 15: కొండపాక పరిధిలోని ఆనంద నిలయం ఆవరణలో అష్టాదశ సహిత ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయం అద్భుతంగా రూపుదిద్దుకు న్నదని ఆనంద నిలయం ట్రస్ట్ సలహా దారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రిటైర్డ్ ఐఏఎస్ కేవీ రమణాచారి అన్నారు. బుధవారం కొండపా కలోని అష్టాదశ శక్తిపీఠ ఆలయ ఆవరణలో ట్రస్ట్ సభ్యులతో కలిసి ప్రతిష్ఠాపన శుభ పత్రికను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కేవీ రమణాచారి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇలాంటి శక్తిమ యమైన మరో ఆలయాన్ని నిర్మించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. సిద్దిపేటకు చెందిన గట్టు రాంరాజేశం గుప్తా సత్‌సంక ల్పంతో అందించిన రూ.కోటితో అష్టాదశ శక్తిపీఠ ఆలయం పనులు పూర్తి దశకు చేరుకున్నాయ న్నారు. 25 నుంచి 27 వరకు ప్రతిష్ఠా మహోత్స వాలు పుష్పగిరి పీఠాధీశ్వరులు విద్యా శంకర భారతిస్వామి, గురు మదనానంద సరస్వతి పీఠా ధీశ్వరులు, మాధవానంద సరస్వతి పర్యవేక్ష ణలో జరుగుతాయన్నారు. 23 మంది ఫౌండర్ ట్రస్టీలుగా ఏర్పడి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఆయిత నాగరాజు, మహంకాళి రాజే శ్వరరావు, పెద్ది వైకుంఠం, గట్టు అమర్‌నాథ్, గట్టు రవి, గట్టు శ్రీనివాస్, రిటైర్డ్ ఇంజినీర్ కొండలరావు పాల్గొన్నారు.